క్లుప్తంగా

నాడు-నేడు పనులపై శిక్షణ

అనంతగిరి: మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, సచివాలయం ఇంజినీరింగ్ సిబ్బందికి నాడు-నేడు-2పై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో సంతోషికుమారి మాట్లాడుతూ నాడు-నేడు రెండో విడతలోని 64 భవనాల మరమ్మతుకు నిధులు మంజూరైనట్టు చెప్పారు. భవనాలను సుందరంగా తీర్చిదిదేందుకు, ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు.

నేడు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

కొయ్యూరు: కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల ప్రకారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులతో శనివారం సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో లాలం సీతయ్య తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వివరాలు, సచివాలయ సిబ్బంది జీతాలకు వీలుగా టూర్ డైరీ, వీఆర్వో, సర్వేయర్ల, సహాయకులు జీతాలు సంబంధించిన వివరాలతో కలిపి మొత్తం 18 అంశాలపై చర్చిస్తామన్నారు. సమావేశానికి గైర్హాజన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

నాడు-నేడు పనులపై ప్రత్యేక కమిటీలు

ఎటపాక: మండలంలోని గౌరిదేవిపేట గ్రామ సచివాలయం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నాడు-నేడు ద్వారా చేపట్టనున్న అభివృద్ధి పనుల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశారు. గౌరిదేవిపేట, గన్నేరుకొయ్యపాడు, నల్లకుంట, రాఘవాపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయా కమిటీల నియామకం శుక్రవారం జరిగింది. పనుల అమలు, పర్యవేక్షణ తదితర వివరాలను సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ రమేష్ వివరించారు. మహిళా పోలీస్ ఇందు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోడు పట్టాల పంపిణీ



రైతులకు పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అనుషదేవి, జెడ్పీటీసీ బాలయ్య

చింతపల్లిరూరల్: చింతపల్లి, చౌడుపల్లిలో లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన పోడు వ్యవసాయం పట్టాలను ఎంపీపీ అనుషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోడు వ్యవసాయం చేసుకోనేందుకు గిరిజనులకు ప్రభుత్వం భూహక్కు కల్పించడం హర్షణీయమన్నారు. భూపట్టాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తహసీల్దార్ లచ్చపాత్రుడు, సర్పంచ్ దురియా పుష్పలత, వైస్ ఎంపీపీ వెంగల్‌రావు , స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ మీరా, ఎంపీటీసీ సభ్యురాలు ధారలక్ష్మి, కో-ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

గృహాలు త్వరగా నిర్మించుకోవాలి

చింతూరు: మండలంలోని ఏడుగురాళ్లపల్లి, కాటుకపల్లిలో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవాస్ దివస్ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల హౌసింగ్ పథకాలు, వాటి వలన లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ పథకం కింద ఇప్పటికే మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు త్వరగతిన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. వైస్ ఎంపీపీ యడమ అర్జున్, సర్పంచ్ సవలం సత్తిబాబు, ఉప సర్పంచ్ బాబూరావు, హౌసింగ్ ఏఈ ప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సింహాద్రి పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన

పాడేరు రూరల్ : పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం వికసిత్ భారత్ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కించూరు, గొండెలి గ్రామాల్లో యాత్రను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పీఎం కిసాన్, ఉజ్వల గ్యాస్, జల సంరక్షణ, ఏకలవ్య పాఠశాలలు, ఆయుష్మాన్ భారత్, గిరిజనుల సాధికారిత, రైతు సంక్షేమం తదితర పథకాలను ప్రజలకు, విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ వనుము చిట్టబ్బాయి, ఎన్ఎస్ఎస్ పీవో జి.గౌరీశంకర్, పి.రమేష్‌కుమార్, డ్రోన్ పైలట్ చిరంజీవి, కో-పైలట్ కిరణ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ.. నూతన ఒరవడి

అంగన్‌వాడీ కేంద్రాలు ప్రస్తుతం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కేవలం ఉప్మా బడులుగానే మిగిలాయి. అరకొర సదుపాయాలు, శిథిలావస్థ భవనాల్లో కొనసాగాయి. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నాడు-నేడు ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో నూతన సొబగులు సంతరించుకున్నాయి. కార్పొరేట్ స్థాయి తరహాలో చిన్నారులకు విద్యనందిస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలు గ్రామస్తులకు వివిధ సేవలందిస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని రకాల అభివృద్ధితో వీటి రూపు రేఖలు మారాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో నూతన ఒరవడితో గిరిజనులు ఇదే కదా అభివృద్ధి అని సర్వత్రా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



గూడెంకొత్తవీధి: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో శిథిల గదుల్లో అధ్వాన దశలో, అసౌకర్యాల నడుమ అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగాయి. అంగన్‌వాడీ కేంద్రాలు తెరవని పరిస్థితి ఉండేది. దీంతో గ్రామస్తులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఎటువంటి సేవలు అందేవి కావు. అదంతా గతం.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ చేకూరింది. నాడు-నేడు ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేశారు. సకల సదుపాయాలతో అంగన్‌వాడీ కేంద్రాల్లో నూతన సొబగులు కల్పించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు కేంద్రాల ద్వారా వైఎస్సార్ పోషణ్ సామగ్రిని అందిస్తున్నారు. చిన్నారుల భవిత కోసం ప్రీ ప్రైమరీ విద్యను ప్రభుత్వం అందిస్తోంది. ఉన్నత విద్యాబుద్ధులు, సృతనాత్మక విద్యను అందేలా చర్యలు తీసుకుంది. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలన్నీ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయి.

- నాడు- నేడు ద్వారా మండలంలోని రామగెడ్డ, జి.పాతవీధి, అగ్రహారం, దారకొండ, గింజంగి, నిట్టమామిడి పాలెం, వి.కుమ్మరాపల్లి, గోవాడ గ్రామాల్లో అంగన్‌వాడీ భవన నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. రెండు విడతలో 58 అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్, ఇతర మరమ్మతుల కోసం

సేవలివీ

క్షేత్రస్థాయిలో విద్యావ్యవస్థను పటిష్టం చేయాలన్న తలంపుతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. దీంతో నాడు కళావిహీనంగా ఉండే అంగన్‌వాడీ కేంద్రాలన్నీ నేడు నూతన భవనాలతో కళకళలాడుతూ కనిపిస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ పోష్టకాహారం పంపిణీ. చిన్నారులకు ప్రీ ప్రైమరీ విద్య అందిస్తున్నారు. కేంద్రంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు సిబ్బంది ఉంటారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య వివరాలు సేకరిస్తారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తారు. గ్రామాల్లో వైద్య సిబ్బందితో కలిసి సేవలందిస్తారు.

ప్రభుత్వం రూ.85లక్షల నిధులను మంజూరు చేసింది. ఆయా నిధులతో చేపట్టనున్న పనులపై ఈ నెల 25 నుంచి మొదలు కానున్నాయి.

- రామగెడ్డ, పాతవీధిలో అంగన్‌వాడీ కేంద్రాలు శ్లాబ్ స్థాయిలో పనులు జరుగుతున్నాయి.
- దారకొండ, గింజంగి, మిట్టమామిడిపాలెం, కుమ్మరిపల్లి, గోవాడ, అగ్రహారం ప్రాంతాల్లో లింటెల్ స్థాయిలో పనులు జరుగుతున్నాయి.
- రామగెడ్డలోని అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో 70 కుటుంబాలున్నాయి. 33 మంది పిల్లలు, గర్భిణులు-8 మంది, బాలింతలు-ముగ్గురు ఉన్నారు.



జెర్రిలలో అంగన్‌వాడీ కేంద్రం



గర్భిణులకు పోషకాహారం అందిస్తున్న సిబ్బంది

- నేరెళ్లబంద పరిధిలో 52 కుటుంబాలున్నాయి. 25 మంది పిల్లలు-25 గర్భిణులు-4, బాలింతలు-ముగ్గురు ఉన్నారు.
- రంపుల పరిధిలో 150 మంది కుటుంబాలున్నాయి. పిల్లులు-52, గర్భిణులు-12, బాలింతలు-9 మంది ఉన్నారు. ఈ కేంద్రం పరిధిలో రెండు మినీ అంగన్‌వాడీ కేంద్రాలు, ఒక మెయిన్ కేంద్రం ఉంది.
- పెదవలస పరిధిలో 60 కుటుంబాలున్నాయి. పిల్లలు-15, గర్భిణులు-5, బాలింతలు-7 మంది ఉన్నారు.
- జి.అద్దెరవీధిలో నాలుగు గ్రామాలకు చెందిన 136 కుటుంబాలున్నాయి. పిల్లలు-56 , గర్భిణులు-9, బాలింతలు-8 ఉన్నారు.
- గొందుపల్లి పరిధిలో 70 కుటుంబాలున్నాయ

మండలం: గూడెం కొత్తవీధి		
పంచాయతీలు	:	16
గ్రామాలు	:	394
మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు	:	83
మినీ కేంద్రాలు	:	120
అంగన్‌వాడీ మెయిన్ టీచర్ల	:	83
మినీ కేంద్రాల్లో టీచర్లు	:	120
ఆయాలు	:	83
ఐదేళ్లలోపు చిన్నారులు	:	7,343
గర్భిణులు	:	625
బాలింతలు	:	685
నాడు - నేడులో మంజూరైన కొత్త భవనాలు	:	8
ఒక్కో భవనానికి మంజూరైన నిధులు	:	రూ.16లక్షలు

పిల్లలు-36, గర్భిణులు-11, బాలింతలు-8 మంది ఉన్నారు.

- పనసపల్లి పరిధిలో 38 కుటుంబాలున్నాయి. పిల్లలు-26, గర్భిణులు-8, బాలింతలు-4 మంది ఉన్నారు.



రామగెడ్డలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ భవనం



వంచుల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటలు నేర్పుతున్న అంగన్‌వాడీ కార్యకర్త



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పోషకాహారం అందిస్తున్న సిబ్బంది

పోషకాహారం అందుతోంది



ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని అందిస్తోంది. మార్కెట్‌లో మేము కొనుగోలు చేయలేని ఖరీదైన పౌష్టికాహారాన్ని ప్రభుత్వం ఉచితంగా అందించడం చాలా ఆనందంగా ఉంది. ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం హర్షణీయం.

– **వేములపూడి నాగలక్ష్మి,** గర్భిణి, జీకేవీధి

ఆదరణ పెరిగింది



ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటినీ పక్కాగా అమలు చేస్తున్నాం. నాడు-నేడు కింద చేపడుతున్న పనులన్నీ సకాలంలో పూర్తి అయ్యేలా అవసరమైన చర్యలు చేపడుతున్నాం. ప్రీస్కూల్, మెరుగైన విద్య అందిస్తున్నాం. గతంతో పోల్చి చూస్తే అంగన్‌వాడీ కేంద్రాలకు ఆదరణ బాగా పెరిగింది.

– **లక్ష్మీదేవి,** ఐసీడీఎస్ పీవో, జీకే వీధి

సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాల అభ్యున్నతి



బంగారంపేటలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రమేష్ తదితరులు



వడ్డిగూడెంలో సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



చవిటిదిబ్బలులో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు



సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న సర్పంచ్ రాధిక, నేతలు



కోల్లాపుట్టులో పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న ఎంపీపీ ఈశ్వరి, నాయకులు



కుసర్లపాలెంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు రాంబాబు, నాయకుల

అరకులోయ రూరల్: జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాల్లో శుక్రవారం జరిగిన పల్లె నిద్ర, పల్లెకు పోదాం తదితర కార్యక్రమాలకు వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల అభ్యున్నతి జరిగిందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలుచేసి ఆదుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి, జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. వాడవాడలా పార్టీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. అరకులోయ మండలంలోని కొత్తభల్లుగుడలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కొర్రా రాధిక, ఉమ్మడి విశాఖ జిల్లా పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి అప్పాలు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, ఎంపీటీసీ సభ్యుడు రాంచందర్, వైస్ సర్పంచ్ ఏల్లేష్, నాయకులు గోపాల్, రామ్మూర్తి, నగేష్, బలరాం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: కోల్లాపుట్టులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యుడు జానకమ్మ, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, సర్పంచ్‌లు రామ్మూర్తి, నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు జెమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, నాయకులు భీమన్న, సింహాచలం,గణపతి, జగ్గు నాయుడు, శ్రీరాములు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: గత్తుం పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, మండల పార్టీ అధ్యక్షుడు జి.కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడ పి.సింహాచలం, నాయకులు చిన్నబ్బి, రాజారావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్: ఐనాడ పంచాయతీలో జరిగిన



డీవీ కోటలో సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న నేతలు

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ్లన్నదొర, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బసవన్నదొర, సర్పంచ్‌లు పరమేశ్వరి, భీమలమ్మ, నీలకంఠం, అప్పలకొండ, ఎంపీటీసీ సభ్యులు ఎర్రయమ్మ, నర్సింహమూర్తి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దశమూర్తి, కన్వీనర్లు కన్నాపాత్రుడు, కృష్ణ, గంగరాజు, నాయకులు పాల్గొన్నారు.

కొయ్యూరు: బంగారంపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు జె.బాబులు, చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జె.రాజులమ్మ, సర్పంచ్ పెంటమ్మ, కన్వీనర్ సుధాకర్, నాయకులు గంగాధర్, శేఖర్, వైస్ సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: వడ్డిగూడెంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.నరసమ్మ, వైస్ ఎంపీపీ ముత్యాల భవానీ, ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్లు, కార్యదర్శి స్వరూప్‌రెడ్డి, కన్వీనర్ సత్తిబాబు ,మార్కెట్‌కమిటీ డైరెక్టర్ గంగులు, ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, సర్పంచ్ రామారావు , జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిషన్ సభ్యుడు బాలు, సొసైటీ చైర్మన్ మురళి, నేతలు గౌతమ్, కాంతారావు, ఉమ, సుమన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: చవిటిదిబ్బలులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు జోగిరెడ్డి, విశ్వమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, సర్పంచ్ చిన్నమ్మలు, నాయకులు కనకరాజు,



కల్లేరులో సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న ప్రజాప్రతినిధులు



కూనవరంలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు

తిరుపతిరెడ్డి, భారతిబాబు, రమేష్ పాల్గొన్నారు.

చింతూరు: కల్లేరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీలు సుధాకర్, అర్జున్, సర్పంచ్‌లు శంకురమ్మ, కన్నారావు, సత్తిబాబు, కన్వీనర్ కృష్ణ, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

కూనవరం: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, జెడ్పీటీసీ సభ్యురాలు జి.విజయ, ఎంపీటీసీ సభ్యురాలు అనంతలక్ష్మి, గుజ్జా బాబు, భరతమూర్తి, మోహన్‌రావు, సునీత, జోడెలక్ష్మి, పాపారావు, కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: డి.వెలమలకోటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలితకుమారి, కన్వీనర్లు సత్తి సత్యనారాయణరెడ్డి, గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ), వైఎస్ ఎంపీపీ లత, సర్పంచ్‌లు కాసులమ్మ, సోమాలమ్మ, నాయకులు ప్రతాప్ రెడ్డి, దేవిరెడ్డి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



వైద్య పరీక్షలు చేస్తున్న ఎంఈవో భారతిరత్నం

అరకులోయ రూరల్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో శుక్రవారం జిల్లా సమగ్ర శిక్ష అభియాన్, జిల్లా విద్యాశాఖ, విర్కోవ్ ట్రస్ట్, గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో భారతిరత్నం మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేకంగా పాఠశాలకు వివిధ ట్రస్ట్, సంస్థలతో సంయుక్తంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు. విద్యార్థులందరూ వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఎటువంటి రోగ లక్షణాలున్నా సమీపంలో ఉన్న వైద్యాధికారులను సంప్రదించి సకాలంలో వైద్యం పొందాలని సూచించారు. విర్కోవ్ ఫౌండేషన్ సీఈవో ప్రవీణ్, కో-ఆర్డినేటర్ భాస్కర్‌రావు, సిబ్బంది కిరణ్‌కుమార్‌అజయ్, శ్రీనివాస్, కళ్యాణి, నిర్మల, హెచ్ఎం మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమాతో ఆర్థిక ఆసరా



బీమా నగదు పత్రాన్ని అందజేస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

ముంచంగిపుట్టు: ప్రభుత్వం అందించే వైఎస్సార్ బీమాతో బాధిత కుటుంబాలకు అండదండగా ఉంటుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలో గల కించాయిపుట్టు పంచాయతీ కేంద్రానికి చెందిన రొబ్బ సోమన్న(51) గత నెలలో బైకు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా రూ.5లక్షలను ప్రభుత్వం నెలరోజులోనే మంజూరైయింది. మృతుడి భార్య నామీని అయిన రొబ్బ రాజమ్మకు శుక్రవారం ఎమ్మెల్యే పాల్గుణ చేతులమీదుగా నగదు ఆమోద పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ వైఎస్సార్ బీమాతో మృతుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్టు చెప్పారు. ఎంపీపీ సీతమ్మ, సర్పంచ్ రమేష్, నేతలు సన్యాసిరావు, తిరుపతి, జయదేవ్, రాజారావు, వీఆర్‌వో రమేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ మత్స్యరాజు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

400 మందికి కంటి పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

మారేడుమిల్లి: స్థానిక యూత్ ట్రెనింగ్ సెంటర్‌లో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో వీర కిషోర్ మాట్లాడుతూ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జీసీ) కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 400 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేసినట్టు చెప్పారు. అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేశామన్నారు. పరమహంస యోగానంద నేత్రాలయం ఆస్పత్రికి చెందిన వైద్యులు కంటి పరీక్షలు చేశారు. శిబిరంలో వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి శస్త్ర చికిత్సల నిమిత్తం రాజమండ్రికి తరలించారు. ఎంపీపీ సార్ల లలితకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం

గూడెంకొత్తవీధి: మండలంలోని వంచుల పంచాయతీ కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని సర్పంచ్ వనపల కాసులమ్మ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఆధార్ సేవలను ప్రభుత్వం గిరిజనులకు చేరువ చేస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. నాయకులు రాజేష్, ప్రసాద్, అరుణ్, గణపతి పాల్గొన్నారు.

పాడిపశువుల పెంపకంతో ఆర్థిక తోడ్పాటు

హుకుంపేట: మండలంలోని పాతకోట పంచాయతీ పాలెం గ్రామంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పశువైద్యాధికారి డాక్టర్ చరణ్ మాట్లాడుతూ పాడి పశువుల పెంపకంతో ఆర్థిక తోడ్పాటు కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పశువులు, మేకలు, కోళ్ల పెంపకంపై తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఆయన గిరిజనులకు అవగాహన కల్పించారు. అనంతరం 155 మంది రైతులకు నట్టల నివారణ మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు, మేకలకు సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. పశువులు, మేకలతో పాటు నాటుకోళ్ల పెంపకానికి గిరిజనులు ఆసక్తి చూపాలని, కోళ్ల పెంపకంతో మంచి ఆర్థిక లాభాలు పొందవచ్చన్నారు. సర్పంచ్ పాటి లక్ష్మి, చిన్నయ్య, బాలన్న పాల్గొన్నారు.

నేడు కొండిబలో గడప గడపకు

అనంతగిరి: మండలంలోని కొండిబ సచివాలయం పరిధిలోని శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని, మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి ప్రకటనలో తెలిపారు. సచివాలయం భవనంతో పాటుగా రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

రహదారి పనులకు భూమిపూజ

రాజవొమ్మంగి: జడ్డంగి పంచాయతీ, కొత్తవీధి గ్రామంలో రూ.5 లక్షల జెడ్పీ నిధులతో చేపట్టనున్న రహదారి పనులను ఎంపీటీసీ సభ్యురాలు కానెం అచ్చియ్యమ్మ, ఉప సర్పంచ్ లోతా దుర్గ తదితరులు శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. నాయకులు రవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.